www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

సోమవారం 12, జనవరి 2026 పేజీలు:4





## మైదానం బాట పట్టిన ఖాకీలు

- ఉరకలెత్తిన ఉత్సాహం
- జిల్లా పోలీసు మైదానంలో పోలీసుల స్నేహ పూర్వక క్రీడలు
- క్రీడలను ప్రారంభించిన ఎస్పీ సునీతరెడ్డి

2



# ఏడాదిలో మన్ననూరుని జిల్లాకే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

- పాఠశాల అభివృద్ధికి రూ.కోటి మంజూరుకు హామీ
- మార్నింగ్ వాక్‌లో ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి,
(నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 11:

వనపర్తి నియోజకవర్గంలోని మున్ననూరు గ్రామాన్ని ఒక్క ఏడాదిలోనే జిల్లాలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుదామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఆదివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా మున్ననూర్ గ్రామాన్ని సందర్శించి స్థానిక నాయకులతో కలిసి పలు వీధులలో పర్యటించారు. ఇందిరమ్మ పథకంలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న ఇండ్లను పరిశీలించారు. సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసినా వేయకపోయినా అందరూ తన తనవారేనని చెప్పారు. గ్రామంలో విద్యాభివృద్ధికి మొదటి ప్రాధాన్యం ఇస్తానని ప్రతి ఒక్కరూ పాఠశాలను బలోపేతం చేసుకునేందుకు కృషి చేయాలని మిగతా 2లో..





# రెండేళ్లలో వనపర్తి అభివృద్ధికి రూ.897 కోట్లు

- రూ.60 లక్షలతో చేపట్టిన వీధి దీపాల ప్రారంభం
- పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి: ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి,
(నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 11:

గడచిన రెండేళ్లలో వనపర్తి పట్టణాభివృద్ధికి రూ.897కోట్లు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు. ఆదివారం వనపర్తి మునిసిపాలిటీలో రూ.60 లక్షలతో చేపట్టిన వీధిదీపాల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఇటీవల పట్టణ అభివృద్ధి కోసం ప్రత్యేక అభివృద్ధి నిధుల నుంచి 2కోట్ల 50లక్షలు మంజూరు కాగా అందులో నుంచి 60 లక్షలతో వీధి దీపాలు ఏర్పాటు చేయించినట్లు ఆయన తెలిపారు. అలాగే పెబ్బేరు మున్సిపాలిటీకి సైతం కోటి 23 లక్షల మంజూరు అయ్యాయని వాటిలో 20 లక్షల వ్యయంతో వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిఈఈ లక్ష్మీనారాయణ, ఏఈఈ భాస్కర్ మాజీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.





### ఏడాదిలో మున్ననూరుని జిల్లాకే

# ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. గ్రామ పాఠశాల అభివృద్ధికి తన వంతుగా కోటి మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. గ్రామపంచాయతీకి పక్కా భవనం, సిసి రోడ్లు, మురుగు కాలువలు, విద్యుత్ సమస్యల పరిష్కారం, తాగునీటి సమస్య, ఏదుట్ల, కాసిం నగర్ గ్రామాలకు రోడ్ల నిర్మాణం, శివాలయంలో కళ్యాణం మండపం, గ్రామానికి రవాణా సౌకర్యం, ఆర్టీసీ బస్సుల పునరుద్ధరణ, ఆరుకులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, మహిళా సంఘం బిల్డింగ్ ఏర్పాటు, కుల సంఘాలన్నింటికీ సామూహిక భవనాలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మమత మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు స్వరూప, నాయకులు సత్య శీలా రెడ్డి, సత్యం, వీరమల్లు, శశి కుమార్ పాల్గొన్నారు.

# దుగ్యాల సేవలు చిరస్మరణీయం

- దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్



**తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 11:**

మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు పాలకుర్తి (పాత చెన్నూరు) నియోజకవర్గానికి చేసిన సేవలు చిరస్మరణీయమని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ అన్నారు. మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాసరావు వర్ధంతిని పురస్కరించుకొని దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో వేడుకలు నిర్వహించారు. జయంతి వేడుకల్లో భాగంగా మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. బీఎంఎస్ చదివిన దుగ్యాల శ్రీనివాస రావు తొలినాళ్లలో వైద్యుడిగా సేవలు అందించారని, తదనంతరం రాజకీయాల్లో అడుగిడి పంథిని పిఎసిఎస్ చైర్మన్‌గా రాజకీయాల్లో తొలి అడుగు వేశారన్నారు. 2004లో చెన్నూరు నియోజకవర్గ (ప్రస్తుత పాలకుర్తి) శాసన సభ్యుడిగా 13 రోజుల్లోనే అఖండ మెజారిటీతో గెలుపొంది కొత్త చరిత్ర లిఖించాడన్నారు. పాత చెన్నూరు, ప్రస్తుత పాలకుర్తి నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి ప్రజల గుండెల్లో నిలిచాడని తెలిపారు. తొర్రూరు ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జూనియర్ సివిల్ కోర్టు, గిరిజన తండాలకు, మారుమూల గ్రామాలకు రహదారుల ఏర్పాటు, వందల కోట్లతో అనేక అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత దుగ్యాలకే దక్కిందన్నారు.ప్రజా నాయకుడు మృతిచెందినా ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు.దుగ్యాల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల పరంపర కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల అభిమానులు మిట్టకోల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ దేవరకొండ శ్రీనివాస్, తాళ్ల పెల్లి బిక్షపతి గౌడ్, మంగళపల్లి యాకయ్య, కృష్ణ, రాజు, సమ్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# స్వర్గీయ పప్పతి నర్సింహారెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్

**(నేటి ఫోకస్‌న్యూస్), భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్-జనవరి 11:**

క్రీ.శే.స్వర్గీయ అప్పది నరసింహారెడ్డి మాజీ సర్పంచ్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ తేదీ 11/1/2026నాడు ప్రారంభించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిసి చైర్మన్ గడీల రామిరెడ్డి గారు సదాశివపేట సీఐ వెంకటేశం గారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిహెచ్ సిద్ధన్న గారు సర్పంచులు ఆశి రెడ్డి బలరాం శ్రీనివాస్ రాజు శ్రీను ఈ టోర్నమెంట్ నిర్వాహకులు పిఏసిఎస్ మాజీ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, వెల్టూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు టి.రాజు, సురేష్, ఎం.ఈశ్వర్, చౌటు నవీన్, సామెల్, బీసీ నాయకులు మల్లేశం యువకులు పాల్గొనడం జరిగింది ఈ టో ర్నమెంట్లో వెల్టూర్, ముబారకాపూర్ గ్రామాల 8టీములు పాల్గొనడం జరుగు తుంది ఫైనల్ మ్యాచ్ 16 జనవరి నాడు ముగుస్తుంది. మొదటి బహుమతి 40,000 రెండో బహుమతి 20000 మ్యాన్ ఆఫ్ ది సిరీస్ 5000 ప్రతి మ్యాచ్ కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ రూ.500 ఇవ్వడం జరుగుతుంది.



# మైదానం బాట పట్టిన ఖాకీలు

**వనపర్తి ప్రతినిధి, (ఫోకస్‌న్యూస్)-జనవరి 11:**

జిల్లా ఎస్పీ సునీతరెడ్డి ఆదేశాలతో ఖాకీలు మైదానం బాట పట్టారు. క్రికెట్, వాలీబాల్ క్రీడలతో ఉత్సాహాన్ని ఉరకలెత్తించారు. సివిల్, ఆర్మ్‌డ్ రిజర్వ్, హోంగార్డ్స్‌లకు ఆదివారం జిల్లా పోలీసు మైదానంలో నిర్వహించిన క్రీడా పోటీలలో వివిధ స్థాయిల పోలీసు అధికారులు, కానిస్టేబుళ్లు, హోం గార్డ్స్, స్నేహపూర్వక క్రీడల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ సునీత రెడ్డి మాట్లాడుతూ ఖాకీకి కేవలం చట్టమే కాదు క్రీడాస్ఫూర్తి కూడా అవసరమేనని అన్నారు. ఈ క్రీడల్లో జిల్లా పోలీసు కార్యాలయం, ఆర్మ్‌డ్ రిజర్వ్(AR), సివిల్ పోలీస్, హోం గార్డ్స్ జట్లు పాల్గొని హోరహోరీగా తలపడ్డాయి. మ్యాచ్‌ల సందర్భంగా మైదానం మొత్తం జట్టు స్ఫూర్తి, చప్పట్లు, ఉత్సాహ నినాదాలతో మార్మోగింది. క్రీడల ప్రారంభానికి ముందు నిర్వహించిన క్రీడాకారుల పరిచయ కార్యక్రమంలో ఎస్పీ పాల్గొని, ఆటగాళ్లతో స్నేహపూర్వకంగా క్రీడల్లో స్వయంగా పాల్గొని పోలీసు సిబ్బందిలో నూతన ఉత్సాహాన్ని నింపారు. విధి నిర్వహణలో మరింత చురుకుదనానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఈ క్రీడా కార్యక్రమం ద్వారా పోలీసు సిబ్బందిలో సానుకూల దృక్పథం, జట్టు స్ఫూర్తి, పరస్పర గౌరవం మరింత బలపడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బీ డి ఎస్పీ, బాలాజీ, వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్ పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

- మానవత్వాన్ని చాటుకున్న రాయపర్తి యువత

**రాయపర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/మచ్చ శ్రావణ్)-జనవరి 11:**



నేటి సమాజంలో రక్తసంబంధీకులే ముఖం చాటేస్తున్న రోజుల్లో, స్నేహమేరా అన్నిటికంటే మిన్న అని నిరూపించారు కొందరు యువకులు అనారోగ్యంతో అకాల మరణం చెందిన తన స్నేహితుడి కుటుంబాన్ని పరామర్శించడమే కాకుండా, వారికి ఆర్థికంగా ఆసరాగా నిలిచి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఘటన వివరాల్లోకి వీలైతే మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీకి చెందిన భగవాన్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాన్ని చూసి భగవాన్ స్నేహితులు చలించిపోయారు. కేవలం సానుభూతి తెలిపి వదిలేయకుండా ఆ కుటుంబానికి చేతనైన సాయం చేయాలని నిర్ణయించుకున్నారు.నిత్యావసర వస్తువుల పంపిణీ భగవాన్ స్నేహితులందరూ కలిసి తమవంతుగా సాయం సేకరించి, ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యం మరియు వంట నూనె క్యాన్లను అందజేశారు. ఈ క్లిష్ట సమయంలో మేమున్నామంటూ ఆ కుటుంబానికి భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో భగవాన్ స్నేహితులైన ఐత అఖిల్, గౌరీ రాకేశ్, గౌరీ వేణు, గౌరీ చింటూ, శివ, గౌరీ భారత్, కలీమ్, గౌరీ రంజిత్, గౌరీ మునిరాజ్, సురేష్, గౌరీ మని, గౌరీ సతీష్, నవీన్, గౌరీ శ్రీనివాస్, రేవంత్ మరియు గౌరీ లడ్డు తదితరులు పాల్గొన్నారు.





# సదాశివపేట వీరబ్రదియ కుల సంఘ ప్రజలు కాంగ్రెస్‌లో చేరిక

**(నేటి ఫోకస్‌న్యూస్), భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్-జనవరి 11:**

కాంగ్రెస్ ప్రభుత్వ అభివృద్ధిని చూసి కుల సంఘం చేరిక. వీరబద్రియ కుల సంఘం 100 మంది చేరిక.చేరికలో కుల పెద్దలు, మహిళలు, యువకులు.సదాశివపేట పట్టణంలో వీరబద్రియ సంఘం ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమం మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరు ఆధ్వ ర్యంలో టిజిఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జయప్ర కాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా వేసు కోవడం జరిగింది.అనంతరం టీజీఐఎస్ఎ చైర్మన్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజలు అనేక విధం గా ఇబ్బందులు పడుతూ,ఎన్నో కష్టాలు ఎదుర్కొ న్నారని తెలిపారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభు త్వం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని, ప్రతి ఒక్కరికి స్థలాలు లేని వారికి స్థలాలుఇస్తామని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న పథకాలు అయి నటువంటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్తు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. అలాగే కుల సంఘం పెద్దలు అడిగినటువంటి స్మశాన వాటిక గాని, ప్రస్తుతం ఉన్న కుల సంఘం భవనానికి నిధు లు కేటాయిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం,టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి నేతృత్వంలో పేద ప్రజ లకు అండగా ఉంటామని తెలియజేశారు. వీరభద్రి య కుల సంఘం అధ్యక్షుడు సిహెచ్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి సిహెచ్ కుమార్, కోశాధికారి సిహెచ్ నర్సింగరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ రవి, సిహెచ్ శ్రీనివాస్,ముఖ్య సలహాదారులు సిహెచ్ మొగులయ్య, సిహెచ్ అంత్తయ్య, సిహెచ్ యాదయ్య, ఉపాధ్యక్షులు ఎం సాయిలు, సిహెచ్ శ్రీనివాస్,సహాయక కార్యదర్శి కాటి సంజీవులు, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఎం రమేష్, సిహెచ్ శ్రీకాంత్, యూత్ ప్రెసిడెంట్ సిహెచ్ ప్రవీన్, సంఘంలోని మహిళలు, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం, మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, వీరభద్రియ కుల సంఘం అధ్యక్షుడు సిహెచ్ యాదగిరి,కుల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# అయ్యప్ప స్వర్ణ ఆభరణాల ఊరేగింపులో గ్రామ ప్రజలందరూ పాల్గొనాలి

- అయ్యప్ప సేవాసమితి అధ్యక్షులు గోనే శంకర్ గురు స్వామి

**సదాశివపేట,(నేటి ఫోకస్‌న్యూస్)/భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్-జనవరి 11:**

సదాశివపేటలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వ ర్యంలో 14న జరగబోయే అయ్యప్ప స్వర్ణ ఆభర ణాలు ఊరేగింపులో పట్టణ ప్రజలందరూ పాల్గొనా లని అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు గోనే శంకర్ గురుస్వామి, ఉపాధ్యక్షులు సుధాకర్‌గౌడ్ గురుస్వా మి తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయ్యప్ప స్వామి స్వర్ణ ఆభరణాలు సంగమేశ్వర మందిరం నుండి ఊరేగిం పు ప్రారంభమవుతుందని, శాస్త్రి రోడ్డు బస్టాండు గొల్ల కేరి ద్వారా దుర్గాభవాని మందిరం వరకు చేరు కొని అమ్మవారికి ఇచ్చిన అనంతరం చెన్న బసవేశ్వ రం నుండి గాంధీ చౌక్ మీదుగా అయ్యప్ప స్వామి మందిరములకు చేరుకొని మందిరంలో పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.అనంతరం స్వామివారి ఆశీస్సులు పొంది తీర్థ ప్రసాదములు స్వీకరించాలన్నారు. ఈ సమావేశంలో ఓదెల రవీందర్, అమరాది రాచ్చన్న, అనిమిశెట్టి విషు, నర్సింహగౌడ్, జయరాం గౌడ్, చీల శివ, ముప్పిడి సంతోష్, నరేష్ పంతులు, అమెరికా MATA అధ్యక్షులు కిరణ్ దుద్దాగి పాల్గొన్నారు.

# నాగవరంలో బురుజు మైసమ్మకు మొక్కు తీర్చుకున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

- ఎమ్మెల్యేకు ఘన స్వాగతం
- శాలువాతో సత్కరించిన మాజీ కౌన్సిలర్ జయసుధ మధుసూదన్ గౌడ్

**వనపర్తి ప్రతినిధి, (ఫోకస్‌న్యూస్)-జనవరి 11:**

నాగవరంలోని బురుజు మైసమ్మ దేవతను ఎమ్మె ల్యే మేఘారెడ్డి దర్శించుకున్నారు. గత రెండేళ్ల క్రితం సాధారణ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను వనపర్తి ఎమ్మెల్యేగా విజయం సాధిస్తే మొక్కు తీర్చు కుంటానని బురుజు మైసమ్మ దేవతను వేడుకున్నాడు. ఇందులో భాగంగానే ఆదివారం మాజీ కౌన్సిలర్ జయసుధ మధుసూదన్ గౌడ్‌ల నేతృత్వంలో అమ్మవారికి పొట్టేలుతో మొక్కు చెల్లిం చి స్థానిక ప్రజలకు అన్నదానం చేశా రు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, విశాఖ కమిటీ జిల్లా సభ్యురాలు ధనలక్ష్మి, బ్రహ్మం చారి, యాపర్ల రామ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఉమేష్ పాల్గొన్నారు.





# భవానీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

**నాచారం, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 11:**

ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి భవానీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. భవానీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కంచర్ల మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తున్న వెల్ఫేర్ అసోసియేషన్లు సమాజాభివృద్ధికి దోహదపడుతున్నాయని అన్నారు. స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ కూడా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.అనంతరం భవానీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మేకల ముత్యం రెడ్డి, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



# గంట్లకుంట గ్రామాభివృద్ధికి మరొక మెట్టు

- ప్రజాసేవలో ముందుండే నాయకులు
- సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి, సోమయ్య

**(నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఓరుగంటి సైదులు)-జనవరి 11:**

గంట్లకుంట నుండి రంగాపురం కొడకండ్లకు వెళ్లే మార్గంలో గంట్లకుంట గ్రామంలోని వాగు సమీపంలో, వర్షాకాల ప్రభావంతో రోడ్డు కొట్టుకు పోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి (గత 6నెలల నుండి) ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇ బ్బందులు ఎదుర్కొంటున్నరు. పరిస్థితినీ గమనిం చి ఈ ప్రమాదకర పరిస్థితిని చూసిన వెంటనే గంట్ల కుంట గ్రామ సర్పంచ్ ముత్తినేని యాకలక్ష్మి-సోమయ్య సహకారంతో మొరం పోయించి డోజర్ ద్వారా రోడ్డును చదును చేయించి వాహనదారులు, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా తక్షణమే రోడ్డు మరమ్మత్తులు చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఓసీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి

తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 11:




ఓసీలకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తొర్రూరు ఓసి జేఏసీ బాధ్యుడు ముద్దం విక్రమ్ రెడ్డి అన్నారు. ఓసి జేఏసీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో హనుమకొండ ఆర్ట్స్ కాలేజీలో నిర్వహించే ఓసీల సింహ గర్జన భారీ బహిరంగ సభకు ఆదివారం తొర్రూరు మండలంలోని పలు ప్రాంతాల నుంచి ఓసి నాయకులు ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యా, ఉద్యోగ అవకాశాల్లో ఓసీలకు ఎస్సీ, ఎస్టీ, బీసీల మాదిరి ప్రత్యేక రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. ఓపెన్ కేటగిరిలో అన్ని సామాజిక వర్గాలు పోటీ పడడం వల్ల ఓసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. సామాజిక వివక్షత అంతమొందుతుందని, ప్రస్తుతం ఆర్థిక వివక్షత కొనసాగుతుందన్నారు. ఆర్థిక వెనకబాటు కోణంలో రిజర్వేషన్ ఫలాలు అందించాలన్నారు. సామాజిక భద్రత కోసమే ఓసీల పోరాటమని, ఓసీల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. ఓసి, ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ జారీకి షరతులు లేని ఐదు సంవత్సరాల కాల పరిమితి కలిగి ఉండాలన్నారు. విద్యా ఉద్యోగ పోటీ పరీక్షల వయోపరిమితి పెంచాలని, బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ విద్యార్థులకు టెట్ రాత పరీక్ష అర్హతకు 90 మార్కుల నుండి 70 మార్కులకు తగ్గించాలన్నారు. ఓసీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫతేపురం సర్పంచ్ ఇట్టె మాధవరెడ్డి,నాయకులు ప్రొద్దుటూరి గోరీ శంకర్,మచ్చ సురేష్, లేగల వెంకట్ రెడ్డి,రావుల అనిల్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి,జక్కుల రామ్ రెడ్డి,అనుమాండ్ల సుధాకర్ రెడ్డి , సోమిరెడ్డి,సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పేదల గుండె ధైర్యం జగ్గారెడ్డి

- కాంగ్రెస్ నాయకులు కోడూరి శరత్ చంద్ర

(నేటి ఫోకస్‌న్యూస్), భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్-జనవరి 11:



విలేకరులతో కోడూరు శరత్ చంద్ర మాట్లాడుతూ జగ్గారెడ్డి పేరు తెలియని వారు లేరు అంటే అతిశయోక్తి కాదు. తెలంగాణ రాష్ట్రంలో దమ్మున్న లీడర్ అని పేరు. ఎందరో యువ నాయకులకు ఆదర్శం. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం సైతం జగ్గారెడ్డి నాయకత్వం అంటే ఇష్టం. రాజకీయంలో ఒక పదవి సాధిస్తే సంపాదన మీద ధ్యాస పెట్టి నాయకులు ఉన్న ఈ కాలంలో పదవి ఉన్నా లేకున్నా ప్రజల పక్షాన నిలబడ్డ నాయకుడు జగ్గారెడ్డి. ఆపదలో ఉన్న వాళ్లకు అండగా నిలుస్తూ ఆపద్బంధువుగా మారినాడు. ఆపద వస్తే చాలు ఆశగా జగ్గారెడ్డి ఇంటి వైపు చూసే జనాలకు నేనున్నాను అనే గుండె ధైర్యం ఇచ్చే ఏకైక నాయకుడే ఈ జగ్గారెడ్డి. కులం మతం జాతి వర్గం అనే భేదం లేకుండా జనాలందరినీ ఒకే రకంగా చూసే గుణం. ప్రతిక్షణం ప్రజల పక్షాన ఆలోచన చేసే వ్యక్తిత్వం. తన ఇంటికి వెళ్లిన వ్యక్తిని ఏనాడు ఖాళీ చేతులతో పంపలేదు. ఈనాటి ప్రజలకు ఇలాంటి నాయకుడే కావాలి. పురాణాలలో విన్నాం శిబి చక్రవర్తి, కర్ణుడు వాళ్లను చూడలేము గాని బహుశా మా జగ్గారెడ్డి లాగే ఉంటారేమో దేనికి వెనకాడకుండా ఏది అడిగినా కాదనకుండా ఇచ్చే గుణం ఆయనకే దక్కుతుంది అన్నారు.ప్రతి నాయకుడిలా ఏదో ఒక వెలితి కనబడుతుంది, కానీ మా జగ్గన్న నాయకత్వంలో ప్రతిసారి ఒక కొత్తదనం కనబడుతుంది. ఆ కొత్తదనాన్ని చూస్తే చాలు మాకు నూతన ఆనందోత్సవాలు చిగురుస్తాయి. ఎంత ఎదిగిన ఒదిగి ఉండాలనేది జీవితంలో చేసి చూపిస్తున్న నాయకుడు మన జగ్గన్న కే సాధ్యం.ఆయన నాయకత్వం ముందు తరాలకు ఆదర్శం. ఆయన మాట మాకు ఒక శాసనం. ఎందరో యువ నాయకుల భవిష్యత్తుకు పునాది మా జగ్గన్న చూపే మార్గం.ఏదేమైనా ఇప్పటివరకు జగ్గన్నలాంటి నాయకుడిని, భవిష్యత్తులో చూడబోమ్మన్నారు.

# నాంచారి మదూరులో ఇందిరమ్మ చీరలు పంపిణీ

(నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 11:

తొర్రూరు మండలం నాంచారి మదూర్ గ్రామంలో మదర్ తెరిసా మండల సమైక్య పరిధిలోని జ్యోతి గ్రామైక్య సంఘం ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు గ్రామైక్య సంఘం ప్రతినిధులు వివోఏలు కలిసి పంపిణీ చేయడం జరిగినది. ఈ సందర్భంగా సర్పంచ్ బంగారి రమేష్ మాట్లాడుతూ.. మీరు సంఘాలను మరింత బలోపేతం చేసుకోవాలని అలాగే ప్రభుత్వం నుండి వచ్చే పావలా వడ్డీలు, సంక్షేమ పథకాలను పొందాలని మీరు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని మాట్లాడినారు. మీరు సంఘాల మీటింగులు పెట్టుకోవడానికి ద్వారా భవనం కోసం తగిన ఏర్పాట్లు చేస్తూ సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అలాగే నూతన సర్పంచ్ ని గ్రామ మహిళ సంఘం లీడర్లు సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పనికెర ఉపేంద్ర వెంకన్న, వార్డు మెంబర్లు బలగాని స్వరూప, గిద్దె స్వప్న గ్రామ సంఘం అధ్యక్షురాలు మందపురి నాగేంద్ర, కార్యదర్శి తోకల రమ్య, కోశాధికారి పాము రాణి, వివో ఏ సనికినేని శ్రీనివాస్, సభ్యులు భవాని, రజిత, రమాదేవి, సంధ్య గ్రామ పెద్దలు మంద నరేందర్‌రెడ్డి, పింగిలి వెంకట్ రెడ్డి, షీలా యాకయ్య, తమ్మనపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## హరిత విప్లవానికి ఆద్యుడు
# లాల్ బహదూర్ శాస్త్రి

- ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి ౧౧:

స్వాతంత్ర్య సమరయోధుడుడు తెల్ల విప్లవాన్ని ప్రారంభించి హరిత విప్లవానికి శ్రీకారం చుట్టిన నిరాడంబరుడు లాల్ బహదూర్ శాస్త్రి అని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో చేరి సహాయ నిరాకరణోద్యమం ఉప్పు సత్యాగ్రహం క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని ఎన్నో మార్లు జైలు శిక్షను అనుభవించారని గుర్తు చేశారు. ఇండో పాకిస్తాన్ యుద్ధ సమయంలో జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో ఇటు రైతుల్లో అటు సైన్యంలోనూ స్ఫూర్తి కలిగించిన వ్యక్తి మనకందరికీ ఆదర్శం అవ్వాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, దిశా కమిటీ జిల్లా సభ్యురాలు ధనలక్ష్మి, తిరుపతయ్య, బి. కృష్ణ, బ్రహ్మం చారి, యాపర్ల రామ్ రెడ్డి, జయసుధ మధుసూదన్ గౌడ్, కైరున్, ఎస్ కే. షఫీ, నందిమల్ల చంద్రమౌళి, దేవన్న నాయుడు,డి. వెంకటేష్, కోళ్ల వెంకటేష్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# రాయపర్తిలో ఉత్సాహంగా సంక్రాంతి క్రికెట్ సంబరాలు

- రెండో రోజుకు చేరుకున్న టోర్నమెంట్
- క్రీడాకారుల్లో నూతనోత్సాహం

రాయపర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/మచ్చ శ్రావణ్)-జనవరి11:

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని రాయపర్తి గ్రామ సర్పంచ్ సహేంద్ర బిక్షపతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహభరితంగా కొనసాగుతోంది. ఆదివారం నాటికి ఈ పోటీలు రెండో రోజుకు చేరుకున్నాయి. గ్రామ యువతను, క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ టోర్నమెంట్‌లో పలు జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి సర్పంచ్ సహేంద్ర బిక్షపతి ఈ సందర్భంగా క్రీడాకారులను కలిసి వారికి ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. క్రమం తప్పకుండా క్రీడల్లో పాల్గొనడం వల్ల శరీరం ఫిట్‌గా ఉంటుందని, రక్త ప్రసరణ మెరుగుపడుతుందని తెలిపారు. పండు గ వేళ క్రీడలు ఆడటం వల్ల ఒత్తిడి తగ్గి మనసు ప్ర శాంతంగా ఉంటుందని పేర్కొన్నారు గెలుపోటము లను సమానంగా స్వీకరిస్తూ, జట్టుగా కలిసి పనిచే యడం వల్ల యువతలో నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని ఆకాంక్షించారు.గ్రామ యువత వ్యసనాలకు దూరంగా ఉండి, క్రీడల పట్ల ఆసక్తి చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, క్రీడాభిమానులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతలో భాగస్వామ్యం కావాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నాచారం, (నేటి ఫోకస్‌న్యూస్)-జనవరి 11:

పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్ భవాని నగర్‌లో నిర్వహించిన వేస్ట్ మేనేజ్‌మెంట్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చెత్తను తడి–పొడి గా వేరు చేసి సేకరించడం వల్ల కాలుష్యం తగ్గి, ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాలనీ పరిశుభ్రత కోసం కార్పొరేటర్ కార్యాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. భవాని నగర్ ప్రెసిడెంట్ రాగిరి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీ వాసుల సమిష్టి కృషితోనే భవాని నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ యాకస్వామి, హర్ష వర్ధన్, జిహెచ్‌ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.